ChimataMusic.com

# తెలుసుకో ఈ జీవిత సత్యం.. జరిగేదే ఇది ప్రతినిత్యం..

**చిత్రం: ఆలుమగలు (1977)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: శ్రీ శ్రీ**

**సంగీతం: T చలపతిరావు**

---

**పల్లవి:**

ఈ జీవిత పాఠశాలలో అనుభవాలే ఉపాధ్యాయులు..

అంతులేని సుఖదుఃఖాలలో అందరూ సహాధ్యాయులే..

తెలుసుకో ఈ జీవిత సత్యం..

జరిగేదే ఇది ప్రతినిత్యం..

ఏ వయసునకా చోటుంది..

అక్కడే నీకు పరువుంది..

అప్పుడే నీకు సుఖముంది

తెలుసుకో ఈ జీవిత సత్యం..

జరిగేదే ఇది ప్రతినిత్యం..

**<u>చరణం 1:</u>**

**కడుపులో శిశువు కదిలి కుదిపితే.. అదియే తల్లికి ఆనందం..**

**అక్కున చేర్చిన కొడుకు తన్నితే.. అదియే తండ్రికాహ్లాదం..**

**ఎదిగిన సుతులే మమతలు మరచి ఎదురు తిరిగితే..**

**నువ్వెక్కడ?? నీపరువెక్కడ??**

**నీ చోటెక్కడ??**

**తెలుసుకో ఈ జీవిత సత్యం..**

**జరిగేదే ఇది ప్రతినిత్యం..**

**<u>చరణం 2:</u>**

**తొలిరోజులలో ఆలుమగలది ఉరకలు తీసే ఉబలాటం..**

**బాధ్యత ముగిసి మళ్ళిన వయసుల ముడివేసేదే అనురాగం..**

**తొలిరోజులలో ఆలుమగలది ఉరకలు తీసే ఉబలాటం..**

**బాధ్యత ముగిసి మళ్ళిన వయసుల ముడివేసేదే అనురాగం..**

**ఆ ఉబలాటం ఆ అనురాగం కరువైపోతే..**

**నువ్వెక్కడ?? నీపరువెక్కడ??**

**నీ తోడెక్కడ?? నీ నీడెక్కడ??**